


గజరాజుల గణన ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో గజరాజుల గణనను గురువారం అధికారులు చేపట్టారు. మూడు రోజుల పాటు సాగే ఈ గణన వివిధ ప్రాంతాల్లో ఏనుగులను గుర్తించి లెక్కింపు చేయనున్నారు. మొదటి రోజు శేషాచల అటవీ ప్రాంతంలో జిగ్జాగ్ పద్ధతిలో దాదాపు 22 ఫారెస్ట్ బీట్ లలో గురువారం తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు గాలించారు. ఓ అటవీ ప్రాంతంలో ఏనుగుల గుంపును అధికారులు గుర్తించారు. అవి చాలా దూరంగా ఉండడంతో లెక్కింపు చేయలేకపోయామని అధికారులు తెలిపారు. శేషాచల అడవుల్లో ఏనుగుల లెక్కింపు ప్రక్రియ పూర్తి కాగానే ఆ ఆధారాలను చిత్తూరు డిఎఫ్ఓ కు అందిస్తామని చెప్పారు. పూర్తి స్థాయిలో గుర్తింపు చెయ్యాలంటే మరింత సమయం పడుతుందన్నారు.


రోదిస్తున్న కుటుంబీకులు


న్యాయం చేయాలంటూ మెగా సంస్థ ముందు కార్మికుల ఆందోళన

'మెగా' కార్మికుడు మృతి

- విధి నిర్వహణలోనే గుండెపోటు
- న్యాయం చేయాలని కార్మికుల ఆందోళన
- రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకున్న సంస్థ
- ఆలస్యంగా వెలుగులోకొచ్చిన వైనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మెగా కార్మికుడు విధుల్లో ఉండగానే గుండెపోటుతో మృ చెందిన సంఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఆలస్యంగా వెలుగు చూసింది. మతుడికి న్యాయం చేయాలంటూ అదే రాష్ట్రానికి చెందిన మెగా కార్మికులు శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న మెగా బేస్ క్యాంపు వద్ద గురువారం ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుభాష్ చంద్ర మహాపత్రి(54) గత కొన్నేళ్లుగా హైడ్రా క్రేన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన నాయుడుపేట-మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో గత కొన్ని నెలలుగా అవిరామంగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం విధుల్లో ఉండగా ఛాతిలో తీవ్ర నొప్పి రావడంతో అక్కడికక్కడే కూలిపోయి తుది శ్వాస విడిచాడు. అయితే విధుల్లో ఉండగానే కార్మికుడు సుభాష్ చంద్ర మహాపత్రి గుండెపోటుతో మరణించాడన్న వార్త బయటకు పొక్కకుండా మెగా యాజమాన్యం చర్యలు తీసుకున్నట్లు సమాచారం. కాగా తోటి కార్మికుడు గుండెపోటుతో మతి చెందడం తీవ్రంగా కలిచివేయడంతో ఒరిస్సా కార్మికులు గురువారం ఉదయం పెద్ద ఎత్తున మెగా బేస్ క్యాంపు చేరుకుని ఆందోళనకు దిగారు. నిరుపేద అయిన సుభాష్ చంద్ర కుటుంబానికి పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. దీంతో గుండె పోటుతో మెగా కార్మికుడు మృతి చెందిన సంఘటన ఎట్టకేలకు బయటకు పొక్కింది.

రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకున్న 'మెగా'

మెగా సంస్థలో పనిచేసే రెగ్యులర్, ఒప్పంద కార్మికులకు ఆ సంస్థ ఆరోగ్య, జీవిత, ప్రమాద బీమా కల్పించాల్సి ఉంటుంది. అంతేకాకుండా పనిచేసే సమయంలో కార్మికులు ప్రమాదాలబారిన పడకుండా, దుమ్ము, దూళి వల్ల దీర్ఘకాలిక శ్వాసకోశ సంబంధిత రోగాల బారిన పడకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. అయితే మెగా సంస్థ కార్మికుల ఆరోగ్య, జీవిత ప్రమాద రక్షణ పై తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కార్మికుల చేత అదనపు పని గంటలు చేయించుకుంటూ పీఎఫ్ వసతి కల్పించడం లేదని కార్మికులు చెప్తున్న పరిస్థితి. కార్మికులకు వ్యక్తిగత ఇన్సూరెన్సులు కాకుండా, గ్రూపు ఇన్సూరెన్సులు చేస్తూ ఆ ఇన్సూరెన్స్ ల మొత్తాన్ని కార్మికులకు తెలియకుండా దాస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏదైనా కార్పొరేట్ సంస్థలో పనిచేస్తూ విధుల్లో ఉండగానే కార్మికుడు చనిపోతే తక్షణ పరిహారంగా ఆ సంస్థ ఆ కార్మికుడు కుటుంబానికి కనీసం రూ.25 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా అతను వలస కార్మికుడు. అయితే మతదేహాన్ని స్వస్థలానికి చేర్చడంతోపాటు అంత్యక్రియలకు సైతం నగదు సాయం ఆ సంస్థ చేయాల్సి ఉంటుంది. అయితే బుధవారం జరిగిన మెగా కార్మికుడి సంఘటనలో ఆ సంస్థ కార్మికుడి కుటుంబానికి కేవలం రూ.లక్ష మాత్రమే పరిహారంగా ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు సమాచారం.

తక్షణ పరిహారం రూ.25 లక్షలివ్వాలి

పెనగడం గురవయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి

కేంద్రంలో మోడీ సర్కారు కొలువు దీరిన నాటి నుంచి కార్మిక చట్టాలు నిర్వీర్యమైపోగా, కార్పొరేట్ శక్తులు బలపడిపోయాయి. తద్వారా కార్మికులకు సరైన న్యాయం జరగడం లేదు. విధుల్లో ఉండగానే మెగా సంస్థలో పనిచేస్తున్న ఎంతోమంది కార్మికులు ప్రమాదవశాత్తు మరణించారు. ఆ విషయాలను ఆ సంస్థ బయటకు పొక్కనీకుండా దాచిపెడుతోంది. కార్మికుల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం కూడా ఇవ్వడం లేదు. గుండెపోటుతో మరణించిన ఒరిస్సా కార్మికుడు సుభాష్ చంద్ర కుటుంబానికి మెగా సంస్థ తక్షణ పరిహారంగా రూ.25 లక్షలివ్వాలి.



4న 'ఏపీ 175' చిత్రం విడుదల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఈ ఏడాది జూన్ 4న "ఏపీ 175" చిత్రం విడుదల కానుంది. నిర్మాణ సహకారం- రాష్ట్ర ప్రజలు, దర్శకత్వం - కేంద్ర ఎన్నికల సంఘం, సహ దర్శకత్వం -రాష్ట్ర ఎన్నికల సంఘం, పర్యవేక్షణ - పోలీసులు, ఎన్నికల అధికారులు, హీరోలు, విలన్లు - రాజకీయ నాయకులు, స్టంట్ మాస్టర్లు - రాజకీయ నాయకులు, కార్యకర్తలు, బాధితులు - ప్రజలు, శాంతిభద్రతల పర్యవేక్షణ - పోలీసులు, గెలిచేది - నాయకులు, ఓడేది- ప్రజలు. ఏ భాషకు సంబంధించిన సినిమా (చిత్రం) అయినా విడుదల కావాలంటే ముందుగా చిత్రీకరణ పూర్తి చేసుకోవాలి. ఎడిటింగ్, మ్యూజిక్ కంపోజింగ్, డబ్బింగ్ తదితర సాంకేతిక సహకారం తర్వాత మంచి ముహూర్తంలో చిత్రం విడుదలవుతుంది. సినిమా హిట్టా.. ఫట్టా అనేది ప్రేక్షకులు తేల్చాలి. పాతకాలంలో అయితే సినిమా 100 రోజులు, 200 రోజులు, 365 రోజులు ఆడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదేవిధంగా ఈనెల 13వ తేదీన జరిగిన "ఏపీ 175 ఎన్నికలు" అనే చిత్రం ఒకే రోజు షూటింగ్ పూర్తి చేసుకుంది. కొన్ని అవాంతరాలు, రాళ్లు, రాడ్లు, కర్రల యుద్ధాలు జరిగినా... తలలు పగిలినా... రక్తం కారినా చిత్రీకరణ మాత్రం ఆగలేదు. సినిమాల్లో లాగానే అన్నీ అయిపోయిన తర్వాత పోలీసులు రావడం.. నానా హంగామా చేయడం.. కేసులు కట్టడం చకచకా జరిగి పోయాయి. సినిమా లాగా కాకుండా "ఏపీ 175" సినిమా ఐదు సంవత్సరాలు ఆడాల్సిందే. ప్రేక్షకుల ఆదరణ ఉన్నా... లేకపోయినా చిత్రం పేరు పలకాల్సిందే. హిట్ అయినా ఫట్టయినా భరించాల్సిందే. ఎందుకంటే ప్రజలు ఏరి కోరి ఎన్నుకున్న నాయకత్వం, ప్రభుత్వం కాబట్టి.

పులివర్తి నానిని విచారించిన పోలీసులు


పులివర్తినానిని మరోసారి విచారించిన పోలీసులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

చంద్రగిరి టిడిపి కూటమి అభ్యర్థి పులివర్తి నానిని తిరుపతి డిఎస్పి రవి మనోహర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం విచారణ నిర్వహించారు. ఎన్నికల పోలింగ్ మరుసటి రోజు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఈవీఎం ప్యాడ్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సమీపంలో పులివర్తి నాని పై హత్యాయత్నం జరిగిన విషయం విదితమే. చంద్రగిరి నియోజకవర్గంలో పోలింగ్ రోజు చంద్రగిరి మండలం రామ్ రెడ్డి గారి పల్లి పంచాయతి కూచువారిపల్లి గ్రామంలో జరిగిన అల్లర్లు, దాడులు, పద్మావతి మహిళ యూనివర్సిటీలో జరిగిన అల్లర్లపై ఎన్నికల సంఘం సీరియస్ కావడంతో, విచారణ కోసం సిట్ బందాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తిరుపతి సిట్ బందానికి నేతత్వం వహిస్తున్న రవి మనోహర్ ఆచారి ప్రస్తుతం తిరుపతి డిఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హత్యాయత్నం బాధితుడు పులివర్తి నానిని ఎస్వీయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ కి పిలిపించారు. మహిళా వర్సిటీ ఆవరణలో పులివర్తి నానిపై హత్యాయత్నం ఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం నాని విలేకరులతో మాట్లాడుతూ తనపై జరిగిన హత్యాయత్నం ఘటనపై ఇప్పటికే పోలీసులకు పలు ఆధారాలతో వివరించానని, ఈ ఘటన కారకులపై తగిన చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని కోరారు.

హైకోర్టులో చెవిరెడ్డికి చుక్కెదురు

చంద్రగిరి నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా నాలుగు బూత్ లలో రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఎన్నికల అధికారులు పోలింగ్ నాడు ఎలాంటి అవకతవకలు జరగలేదని నివేదిక సమర్పించంతో చెవిరెడ్డి పిటిషన్ ను ధర్మాసనం కొట్టివేసిందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. ఓటమి భయంతో దాడులు చేయించడం, అధికారులను బెదిరించడం, రి పోలింగ్ కోరడం పరిపాటిగా మారిందని ఆయన మండిపడ్డారు.

జిల్లావ్యాప్తంగా కార్డన్ సెర్చ్

ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తుండడంతో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గురువారం జిల్లావ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రేణిగుంట అర్బన్ సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున రేణిగుంట టౌన్లోని వేణు గోపాలపురం ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానితులను విచారించి సరైన ధ్రువపత్రాలు లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని రేణిగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పుత్తూరు అర్బన్ సీఐ ఓబులేసు ఆధ్వర్యంలో పుత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున పుత్తూరు టౌన్ లో కామరాజనగర్, గేట్ పుత్తూరు ప్రాంతాలలో నిర్వహించి సరైన రికార్డులు లేని 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ గహాల ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున నిర్వహించి 15 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఆధ్వర్యంలో మాలయకోట ప్రాంతంలో అనుమానితులను విచారించారు. నాయుడుపేట రూరల్ సీఐ జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో పెళ్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చిల్లకూరు గ్రామం వడ్డీ పాలెం గ్రామాలలో గురువారం నాడు తెల్లవారుజామున నాయుడుపేట రూరల్ సర్కిల్ పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి, అనుమానితులను విచారిస్తూ 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పెళ్లకూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సూళ్లూరుపేట సర్కిల్ సీఐ మధు బాబు ఆధ్వర్యంలో నాయుడుపేట టౌన్ లోని వత్రపాలెం ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున నాయుడుపేట సబ్ డివిజన్ పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి, అనుమానితులను విచారించి సరైన పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.



భ్రూణ హత్యలను నివారించండి : కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టమును పటిష్టంగా అమలు చేయాలని, ఉల్లంఘన చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని, ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చని అన్నారు. జిల్లాలో ప్రతి నెలా అన్ని స్కానింగ్ కేంద్రాలలో డాక్టర్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం జరుగుతుందని అన్నారు. స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్, రెన్యువల్, ఇతర మోడిఫికేషన్ దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ మార్చాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ చట్టమును అతిక్రమించిన వారికి రూ.50వేల రూపాయలు జరిమానాతో బాటు, 3 సంవత్సరాల కఠినమైన శిక్ష లు ఉంటాయని తెలిపారు. జిల్లాలో 215 స్కానింగ్ సెంటర్స్ ఉన్నాయనీ తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం తెలిసినవారు 102, 104 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, డిఐఓ శాంత కుమారి, దిశా డి.ఎస్.పి కాటమరాజు, గైనకాలజిస్ట్ డా. మాధవి, పీడియాట్రిస్ట్ డా. కిరిటి, రేడియాలజిస్ట్ డా. నాగేశ్వరరావు, డెమో బాబు నెహ్రూ రెడ్డి, డి పి ఎం ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కమిషనర్ అదితిసింగ్ అన్నారు. గురువారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి అదితి సింగ్ ఐఏఎస్ సమీక్షించారు. ఐట్రిపుల్ సి పనులు నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్చుఫి ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ పనులపై సమీక్షిస్తూ పనుల వేగవంతంపై దష్టి సారించాలని, ముఖ్యంగా సిఓసి బిల్డింగ్ పూర్తి చేయడంతో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రజలకి అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దష్టి సారించాలని, ఎప్పటికప్పుడు జరుగుతున్న పనుల వివరాలను తనకు నివేదించాలని తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, మేనేజర్ చిట్టిబాబు, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లు కట్టుదిట్టం



ప్రజాశక్తి - తిరుపతి సిటి, రామచంద్రాపురం

కౌంటింగ్ సన్నద్ధత ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వర్చువల్ విధానంలో సమీక్షించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు కు విధుల కేటాయింపు కొరకు ఫస్ట్ ర్యాండమైజేషన్ ఈనెల మే26న, రెండవ రాండమైజేషన్ జూన్ 3 తారీఖున అబ్జర్వర్ సమక్షంలో చేపడతామన్నారు. 22న బుధవారం కౌంటింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి మొదటి దశ శిక్షణ ఇచ్చామన్నారు. 90 సీసీ కెమెరాలు ఏర్పాటుతో, స్ట్రాంగ్ రూము దాని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నాలుగో తేదీన సాయంత్రం నాలుగు కల్లా పూర్తయ్యేలా ఏర్పాట్లు చేపడుతున్నామని, ఈవీఎం కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు కూడా ఆలోపు పూర్తి చేస్తామని తదనుగునంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తిరుపతి పార్లమెంటు నియోజక వర్గ పోస్టల్ బ్యాలెట్ 15 టేబుల్ ఏర్పాటుతో 3 రౌండ్లలో పూర్తి చేసేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌కు అనుమతి లేదు

కంట్రోల్ రూం నందు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని, స్ట్రాంగ్ రూంలను ప్రతి రోజూ అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు పరిశీలించవచ్చని, స్ట్రాంగ్ రూంలను ప్రతి రోజూ అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు పరిశీలించే ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లు అనుమతి లేదని, హింసాత్మక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. గురువారం రాజకీయ పార్టీల నాయకులు, పోటీలోని అభ్యర్థుల సమావేశం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు సహకరించాలని, కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎలాంటి ర్యాలీలు విజయోత్సవ సభలు సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు.

సమస్యలు తలెత్తకుండా చూడాలి : ఆరణి శ్రీనివాసులు

జూన్4న జరిగే కౌంటింగ్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎన్‌డిఎ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. గురువారం స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్న వారిపై సైబర్ క్రైం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఏజెంట్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

హింసాత్మక ఘటనలకు పాల్పడితే చర్యలు : ఎస్‌పి

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. హింసాత్మక ఘటనలతో జిల్లా పోలీసులు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా హై అలర్ట్ అయ్యారు. గురువారం చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రపురం మండలం, చుట్టుగుంట రామాపురం గ్రామాన్ని ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ట్రైనింగ్ ఎస్పి దేవరాజ్, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, డీఎస్పీలు రవీందర్ రెడ్డి, శరత్ రాజ్ కుమార్ లు సందర్శించి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి, దిగువ రామాపురం, ఎగువ రామాపురం గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖర్, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మదన్మోహన్, హెడ్ కానిస్టేబుల్ సురేష్, యోబు, సిబ్బంది త్యాగరాజు, ధనుంజయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

135 సమస్యాత్మక ప్రాంతాలు గుర్తింపు
హింసాత్మక ఘటనలకు పాల్పడొద్దు

135 సమస్యాత్మక ప్రాంతాలు

కౌంటింగ్ రోజు అందరూ క్రమశిక్షణతో మెలిగి పోలీస్ వారికి సహకరించి ఎలాంటి ఘటనలు జరగకుండా ఉండాలని ఎస్‌పి సూచించారు. తిరుపతి జిల్లాలో 135 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీస్ పికెట్లను ఏర్పాటు చేసి, నిరంతరం నిఘా ఉంచామన్నారు. అలాగే 3 మాబ్ కంట్రోల్ టీం లను ఏర్పాటు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు బందోబస్తుకు దాదాపు 1500 మంది పోలీసులు, 2 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు, కొన్ని ఏపీఎస్పీ ప్లటున్లు సిద్ధంగా ఉన్నాయన్నారు.



రాయలసీమలోనే అగ్రగామి 'సీకాం'

ప్రజాశక్తి-తిరుపతి సిటి





కామర్స్ విద్యాబోధనలో రాయలసీమలోనే అగ్రగామి సీకాం విద్యాసంస్థలని ఆ సంస్థ డైరెక్టర్లు ప్రణీత్ స్వరూప్, టి.తేజ స్వరూప్ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని న్యూమారుతి నగర్‌లో ఉన్న సీకాం విద్యాసంస్థల ప్రాంగణంలో 'ప్రజాశక్తి'తో వారు మాట్లాడుతూ సీకాం పేరు వాస్తవానికి సంక్షిప్త రూపం, 'శ్రీనివాస ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్స్. 44 సంవత్సరాల క్రితం ఇది ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్‌తో ప్రారంభమైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, కలికిరిలో తన రెండు శాఖలతో ప్రబలంగా ఉందన్నారు. వివిధ రకాల అకడమిక్ ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తోంది. ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్, అండర్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలను పొందుతున్నారని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సురేంద్రనాథ రెడ్డి సుప్రసిద్ధ విద్యావేత్త, చురుకైన సామాజిక సేవకుడు, క్రీడలను ఎప్పుడూ ప్రోత్సహించేవారు, అనుసరించేవారు, ఎప్పుడూ అలసిపోని పరోపకారి. విద్యార్థులు ఏ నేపథ్యం నుండి వచ్చిన సంబంధం లేకుండా విద్యను అందరికీ అందుబాటులో ఉండేలా చేయడంలో ఒక ప్రత్యేకమైన, అంకితభావంతో కూడిన అంతర్దష్టితో వ్యవహరించేవారని తెలిపారు. జూనియర్, డిగ్రీ, పిజి కోర్సులను అందరికి అందుబాటులో ఉంచామన్నారు. బికామ్ (కంప్యూటర్స్), బిసిఏ (డేటా సైన్స్), బిసిఏ (ఏ1), బిఎస్‌సి (ఆల్ గ్రూప్స్), బిబిఎ, ఎంకామ్ కోర్సుల్లో బోధన అందిస్తున్నామన్నారు. నాక్ అక్రిడేటెడ్‌కల్గిన విద్యాసంస్థ సీకాం. ఇప్పటి వరకు తమ విద్యాసంస్థల్లో చదవిన సుమారు 30వేల మంది విద్యార్థులు వివిద రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. చదువుతో పాటు స్పోర్ట్స్ ఇతరత్రా రంగాల్లో సైతం నైపుణ్యం గడింప చేయడంలో తమదే పై చేయి అన్నారు. ప్రసిద్ధిగాంచిన పరిశోధనశాలలో శిక్షణ పొందే అనుమతి కూడా లభించిందన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. వివరాలకు 7799045454, 9494060614 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రత్యేకతలు....

- సర్టిఫికెట్ కోర్సులు, బ్యాంకింగ్, ఫైనాన్స్ సౌకర్యాలు.
- ఏడాదికి ఒకసారి పరిశ్రమల సందర్శన.
- ఇంటర్‌షిప్ ఆపర్చునిటీ
- స్మార్ట్ క్లాస్ రూమ్స్.
- 100 శాతం ఉపాధి అవకాశాలు.
- ప్రతి తరగతికి కేవలం 40 మంది విద్యార్థులు మాత్రమే.
- బ్యాంక్ ఎగ్జామ్స్, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ.
- బస్సు, హాస్టల్ సౌకర్యం.
- 0శాతం లోన్ స్పెషాలిటీ.
- బెంగుళూరుకు చెందిన జైన్ యూనివర్శిటీ సందర్శనకు అనుమతి.
- కామర్స్ విద్యాబోధనలో విశేష అనుభవం.
- అనుభవజ్ఞులైన అధ్యాపకులు.



రేపటి నుంచి ఉచిత చదరంగ శిక్షణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని కొత్తపేట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచితంగా చదరంగ శిక్షణ ఇవ్వనున్నట్లు ది చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ నిర్వాహకులు అంజూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 5-15ఏళ్ళ మధ్య వయసు గల బాల బాలికలకు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. చివరి రెండు రోజులు చదరంగ పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందజేస్తామని వివరించారు. శిక్షణకు వచ్చే వారు చందరంగ బోర్డు, కాయిన్స్, 200 పేజీల నోట్స్, పెన్, పెన్సిల్, రెడ్ పెన్ తీసుకురావాలని సూచించారు. ఈ అవకాశాన్ని బాల బాలికలు వినియోగించుకోవాలని కోరారు.

30న ఓపెన్ డిగ్రీ ఫీజు చెల్లింపునకు ఆఖరి గడువు


ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్, తృతీయ సంవత్సరం ఆరవ సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించుటకు ఈనెల 30వ తేదీ ఆఖరి గడువు అని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9515401088, 9382929641 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బాణాసంచా విక్రయాలు నిలిపివేయాలని, కాదని విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని యర్రావారిపాళ్యం ఎస్ఐ ఈశ్వరయ్య హెచ్చరించారు. గురువాంర ఆయన మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్న నేపథ్యంలో అభిమానులు ఏ రాజకీయ పార్టీ నాయకులు కూడా ఊరేగింపులు, ర్యాలీలు, బాణాసంచా పేల్చకుండా ఉండాలన్నారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

+ మయూరి శ్యామ్ యాదవ్



ప్రజాశక్తి-గూడూరు టౌన్: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని శ్రీ కృష్ణా సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం గుడూరు పట్టణంలోని గమళ్ళపాలెం ప్రాంతంలో ఉన్న మెప్మా సౌజన్యంతో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం నందు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన



ప్రజాశక్తి- తిరుపతిడెస్క్: ఏర్పేడు మండలం ఎండి పుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ స్విమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో గురువారం నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల శిబిరానికి విశేష ఆదరణ లభించిందని సర్పంచ్ తెలిపారు. శిబిరంలో మెమోగ్రామ్, అల్ట్రా స్కానింగ్, పేపాస్మియర్ తదితర క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. దాదాపు 70మంది పరీక్షలు చేయించుకున్నారని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, రేడియాలజిస్ట్ డాక్టర్ పూజ, ప్రజా సంబంధాల అధికారి డి.చంద్రమోహన్, టెక్నీషియన్లు, నర్సింగ్ సిబ్బంది, ఎంపిటీసీ పద్మమ్మ, ఉప సర్పంచ్ గౌరి, పంచాయతీ కార్యదర్శి లోకముని, ఎంఎల్‌హెచ్‌పి దివ్య, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం లలిత, ఆశా వర్కర్ సునీత పాల్గొన్నారు.

చంద్రగిరిలో పోలీసుల హై అలర్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసాత్మక దాడులను దృష్టిలో ఉంచుకుని ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చంద్రగిరి పోలీసులు అలర్ట్ అయ్యారు. గురువారం మండలంలోని శేషాపురం, భీమవరం నారావారిపల్లి చిన్న రామాపురం గ్రామాలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.రామయ్య ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. సీఐ రామయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారిపైనైనా ఉపేక్షించేది లేదన్నారు.

నడక దినచర్యలో భాగమవ్వాలి : ఆరణి శ్రీనివాసులు



తిరుపతి టౌన్ : ఫిట నెస్ ఉండాలన్నా, మానసిక ఒత్తిడిని జయించాలన్నా ప్రతి ఒక్కరూ నడకను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. ఆధునిక జీవన శైలి కారణంగా ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులు వల్ల ఊబకాయం పెరిగి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. గురువారం ఉదయం బైరాగిపట్టెడలోని బాబు జగజ్జీవన్ రావు పార్క్ లో వాకర్స్ తో కలిసి నడిచారు. యువతతో పాటు సీనియర్ సిటిజెన్స్ ఉదయపు నడకలో భాగమయ్యారు. పలువురు వాకర్స్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గుర్తు పట్టి అప్యాయంగా పలకరించారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ వాకర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్స్‌ను వాకర్స్ కు ఆరణి శ్రీనివాసులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కష్ణప్రసాద్, ఉదయగిరి రఘు, లీలాకష్ణమ నాయుడు, జయరాం పాల్గొన్నారు.

పెట్రోలు, డీజిల్ లూస్ అమ్మకాలు నిషిద్ధం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు జిల్లాలో ఎక్కడ కూడా పెట్రోల్, డీజిల్ అక్రమంగా అమ్మకాలు జరగకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఈవోపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, మహిళా పోలీసులతో అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాల నిషేధంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా అక్రమంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరగకుండా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ఈవోపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు మహిళా పోలీసులు నిఘా పెట్టాలన్నారు. పెట్రోల్ బంకులను ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిశీలించాలని, అలాగే ఎవరికీ క్యాన్స్, బాటిల్స్ డ్రమ్స్‌లో పెట్రోల్, డీజల్ పట్టకూడదన్న సమాచారాన్ని అన్ని పెట్రోల్ బంక్ యజమానులకు తెలియజేయాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువుల స్టాక్ పాయింట్లను పరిశీలించని ఆర్డీఓలు రెండు రోజులలోగా పరిశీలించాలని ఆర్డీఓలను ఆదేశించారు. మండలంలో సగభాగం తహశీల్దార్ల, సగభాగం ఎంపీడీఓలు పెట్రోల్ బంకులను పరిశీలించాలని, అర్బన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు డిప్యూటీ తహశీల్దార్‌తో కలిసి ఇల్లీగల్‌గా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరుగుతుంటే గుర్తించి సీజ్ చేయాలని అక్కడున్న స్టాకును పౌరసరఫరాల శాఖకు అందజేయాలన్నారు. బ్యాంకులకు, సెల్ టవర్స్ , పవర్ లూమ్స్ ఆసుపత్రులకు జనరేటర్లకు అవసరం మేరకు వారు సంబంధించిన తహశీల్దార్లను సంప్రదించిన ఎడలవారి అవసరాన్ని బట్టి వారికి సంబందిత పెట్రోల్ బ్యాంకులకు లెటర్ ఇవ్వాలని తహశీల్దార్లను ఆదేశించారు. మండల స్థాయిలో షెడ్యూల్ ప్రకారంగా నిర్వహించే జనరల్ బాడీ సమావేశాలకు సంబంధించి ముందుగానే స్థానిక ఎస్‌హెచ్‌ఓలకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓలను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి డిఎస్ఓ శంకరన్, ఏఎస్ఓ శివరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

దుకాణదారులకు నోటీసులు జారీ

నగర పరిధిలో పెట్రోల్ బంకులు, ఇతర దుకాణాల్లో పెట్రోల్, డీజిల్ లూస్‌గా, క్యాన్లు, బాటిళ్లలో విక్రయించవద్దని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నగరంలో 21 పెట్రోల్ బంకులకు బుధవారమే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. బంకుల్లో ఎక్కడ విడిగా బాటిల్లు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ పట్టరాదని హెచ్చరించారు. నిబంధనలను మీరి నడుచుకుంటే చట్ట ప్రకారం చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. గురువారం నగర పరిధిలోని ఇతర దుకాణాల్లోనూ నగర పాలక రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో విస్తతంగా తనిఖీలు చేపట్టారు. పెట్రోలు బాటిళ్లు కలిగిన దుకాణాదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు, సదరు పెట్రోల్ బాటిలను స్వాధీనం చేసుకున్నారు. పెట్రోల్, డీజిల్‌లను బాటిళ్లలో విక్రయించబోమని సదరు దుకాణదారుల నుంచి డిక్లరేషన్ తీసుకున్నారు. డిక్లరేషన్ అతిక్రమించి పెట్రోల్, డీజిల్ విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రేపు డీఈవో నియామక పరీక్ష

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో గెజిట్ నెంబర్ 14/2023 మేరకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకం కొరకు కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ పరీక్షలు (ఆబ్జెక్టివ్ తరహా) చిత్తూరు జిల్లాలో ఈనెల 25వ తేదీ నిర్వహించ బడునని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఈనెల 25న డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకం కొరకు మూడు పరీక్షాకేంద్రాలలో పరీక్షలు ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించబడునని జిల్లా కేంద్రంలో సీతమ్స్ కళాశాల, పూతలపట్టు - వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గంగవరం- మదర్‌థెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్ టెక్నాలజీలో ఉదయం 9 నుండి 11.30గంటల మధ్య ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్షలు నిర్వహించబడునని, అభ్యర్థులు ఉదయం 7 గంటల నుండి 8.30 గంటల లోపు మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. ఒక్క క్షణం ఆలస్యమైనా అనుమతించడం జరగదని ఈవిషయాన్ని అభ్యర్థులు అందరూ గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పరామర్శ

ప్రజాశక్తి-రామచంద్రపురం: తిరుపతి మహిళా యూనివర్సిటీలోని మే14వ తేదిన చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ మూకలు హత్యయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే.. అయితే ఆయన తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ క్రమంలో గాయపడిన పులివర్తి నాని చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం తిరుపతి జనసేన నాయకులు కిరణ్ రాయల్, రాజా రాయల్ రఘునాథ్ రిసార్ట్స్‌లోని పులివర్తి నానిని కలిసి పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

గరుడ వాహనంపై ఊరేగిన కళ్యాణ వెంకన్న



గరుడ వాహనంపై ఊరేగుతున్న కళ్యాణ వెంకన్న

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): పౌర్ణమి పురస్కరించుకుని, శ్రీనివాసమంగాపురంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అనంతరం వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకన్న స్వామి ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరించి ఊంజలసేవ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై మంగళ వాయిద్యాలు, భక్త భజనలు, వేదమంత్రాలు నడుమ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యమ్.గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అర్చకులు : టెంపుల్ అర్చక నారాయణం శేషా చార్యులు అర్చక, నారాయణ చార్యులు, రవి చంద్రన్ అధ్యాపక, నల్లూరి విష్ణుమూర్తి స్వామీ పరిచారిక, టెంపుల్ జమేదర మంకు చిరంజీవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్న సేవలో స్వరూపానంద స్వామి



ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి సేవలో విశాఖపట్నంకి చెందిన శ్రీ శారదా పీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానంద స్వామి గురువారం సాయంత్రం పాల్గొన్నారు. ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆలయ మర్యాదలతో దర్శనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు పార్థసారథి, టెంపుల్ జమేధర్ చిరంజీవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టిపల్లి మార్గంలో మతిస్థిమితం లేని వ్యక్తి వీరంగం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని ఆర్టీవో కూడలి శెట్టిపల్లి మార్గంలో మతిస్థిమితం లేని యువకుడు అటుగా వచ్చే వాహనదారులను, పాదచారులపై రాళ్లు విసురుతూ గాయపరిస్తూ భయానక వాతావరణాన్ని కలిగించాడు. దాదాపు 11 మందిని రాళ్లతో దాడి చేయడంతో వారికి గాయాలయ్యాయి. అటుగా వెళ్లే వారంతా ఒక్కటై అతన్ని పట్టుకొని దారాలతో కట్టివేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి వారికి అప్పగించారు.

భక్తులను మోసగించిన ఔట్సోర్సింగ్ కార్మికులు

కేసు నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి -తిరుమల

యాత్రికులను టిటిడి ఒప్పంద కార్మికులు మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై టిటిడి విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన యాత్రికులకు స్వామివారి దర్శన టికెట్లు తీసిస్తామని లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్‌కు చెందిన ముగ్గురు సిబ్బంది రూ.20 వేలు తీసుకున్నారు. వారు దర్శన టికెట్లు ఇవ్వకపోవడంతో మోసపోయామని గ్రహించిన యాత్రికులు టిటిడి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సిబ్బంది పరారీలో ఉన్నారని, వారిని అదుపులోకి తీసుకుని బాధితులకు న్యాయం చేస్తామని టిటిడి విజిలెన్స్ అధికారులు తెలిపారు.

ఘనంగా పాస్టర్ అరుల్ అరసు జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగర పరిధిలోని షకీనా చర్చి వ్యవస్థాపకులు పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సీనియర్ పాస్టర్ అరుణ్ అరసు 60వ జన్మదిన వేడుకలను గురువారం నగర పరిధిలోని ఈస్ట్ లూథరన్ చర్చి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది పాస్టర్లు జన్మదిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. గత 47ఏళ్లుగా క్రైస్తవ ప్రార్థనలను అంకితభావంతో క్రైస్తవ సమాజానికి ఓ దిక్సూచిగా పాస్టర్ అరుల్ అరసు వ్యవహరించారన్నారు. ఆయన అనుసరించిన నిరాడంబర జీవనశైలి పలువురికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

ప్రొఫెసర్ గాయత్రికి ఫెలోషిప్ అవార్డు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:

స్విమ్స్ డిపార్టుమెంట్ ఎండోక్రైనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గాయత్రి అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. అవార్డును అందుకున్న ముగ్గురు భారతీయుల్లో స్విమ్స్ నుంచి ప్రొఫెసర్ గాయత్రి ఉండటం అభినందనీయమన్నారు. ఎండోక్రైనాలజీ డిపార్టుమెంట్ విభాగాధిపతి డాక్టర్ అలోక్‌సచన్ అభినందించారు.

చంద్రగిరిలో మామిడి కాయల మండీ ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం (చంద్రగిరి):

చంద్రగిరి జాతీయ రహదారి వద్ద మామిడి కాయల మండీని గురువారం ప్రారంభించారు. చంద్రగిరిలో గత పది సంవత్సరాలకు పైగా మామిడికాయల మండీ నిర్వహిస్తూ, ఇతర మండీల మాదిరిగా కాకుండా సూట్, కమిషన్ ఇలాంటి లేకుండా రైతులకు మామిడి కాయలు లోడ్డు తీసుకురాగానే అప్పటికప్పుడు ఆరోజు ధర ప్రకారం నగదు చెల్లిస్తున్నామని ప్రొప్రైటర్ పులిపాటి హేమాద్రి తెలిపారు. అదేవిధంగా మామిడి రైతులు సంవత్సరకాలం పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ, రైతుల ఆదరాభిమానాలు పొందుతున్నామని పేర్కొన్నారు. కావు ఈసంవత్సరం కూడా చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, వెదురుకుప్పం, తిరుపతి రూరల్, చిన్నగొట్టిగల్లు మండలాల్లో మామిడి రైతులకు అందుబాటులో ఉన్నామని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్.. 9866005670, 798305670 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పచ్చిరొట్ట సాగుతో అధిక దిగుబడులు

+ 50శాతం సబ్సిడీతో వచ్చిన విత్తనాలు
+ వెంకటగిరి వ్యవసాయ శాఖ ఏడి నాగార్జునసాగర్ వెల్లడి



ప్రజాశక్తి-వెంకటగిరి: పచ్చిరొట్ట పైర్ల సాగుతో భూమిలో సేంద్రీయ పదార్థం పెరిగి భూసారం పెరుగుతుందని దీంతో అధిక దిగుబడులు పొందవచ్చునని వెంకటగిరి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.నాగార్జునసాగర్ తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50శాతం సబ్సిడీతో అందిస్తుందని వివరించారు. అవసరమైన రైతులు వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో తమ పట్టాదార్ పాస్ పుస్తకాలు జిరాక్స్ కాపీలు అందించి పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై పొందవచ్చునని తెలిపారు. జీలుగ, జనములు ఒక్కొక్కటి కేజీ రూ.44, 10కేజీల బస్తా రూ.440 పొందవచ్చునని చెప్పారు. పిల్లి పెసరలో కేజీ రూ.67 కాగా 8కేజిల బస్తా రూ.536 కు పొందవచ్చునన్నారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వెంకటగిరి, డక్కిలి, బాలయపల్లి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

కుప్పం బాదూరులో జూనియర్ కళాశాల ఏర్పాటు



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-రామచంద్రపురం: మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు సుజనకుమారి తెలిపారు. గురువారం రాయలచెరువు, కుప్పం బాదూరు, ప్రసన్న వెంకటేశ్వరపురం గ్రామాలలో విద్యార్థులను జూనియర్ కళాశాలలో చేర్పించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో బైపిసి, సిఈసి గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. నిష్ణాతులైన అధ్యాపకుల చేత నాణ్యమైన బోధన అందిస్తామన్నారు. ఒక్కొక్క గ్రూపులో 40సీట్లు మాత్రమే ఉన్నాయన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, సునీత, వాసు, రామ్మూర్తి, ఉమా శంకర్, శైలేందర్ రెడ్డి, పిడి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేని చదువు అందించడమే లక్ష్యం



+ అధునాతన విద్యా విధానాలతో బోధన
+ కింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ కేపి శ్రీనివాస్





ప్రజాశక్తి-సత్యవేడు: ఒత్తిడి లేని చదువు అందించడమే లక్ష్యంగా అధునాతన విద్యా విధానాలతో బోధిస్తున్నట్లు కింగ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కేపి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడారు. నర్సరీ తరగతుల నుంచి ఏడవ తరగతి వరకు అర్హత అనుభవం గల బోధకుల ద్వారా స్మార్ట్ డిజిటల్ తరగతులలో యాక్టివిటీ బేస్డ్ విధానాలతో విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా విర్చువల్ రియాలిటీ, లెర్నింగ్ టాప్స్, 3డి షోస్, అగ్మెంటెడ్ రియాలిటీ లాంటి నూతన టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు విద్యా బోధనను చేయుచున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థిపై చొరవ తీసుకొని వారు నేర్చుకునే నైపుణ్య స్థాయిని బట్టి వారి విద్యా నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి విద్యార్థులను మెరుగుపరుస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా యూకే బేస్డ్ కంపెనీ సహకారంతో ప్రపంచ స్థాయి ఆంగ్ల పాఠ్యాంశాలను బోధిస్తున్నట్లు వివరించారు. స్విజర్లాండ్ నుంచి వచ్చిన ఉపాధ్యాయ ప్రత్యేక బృందం కింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా విధానాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి మెచ్చుకొని తమ అభినందనలు తెలుపటం విశేషం. సత్యవేడు మండలంలోని అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యము కలదని అధునాతన విద్యా విధానాన్ని అందిపుచ్చుకొనుటకు తల్లిదండ్రులు తమ పిల్లలను కింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చేర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జూన్ 12వ తారీకు పునః ప్రారంభం కానున్నట్లు కె.పి శ్రీనివాస్ తెలిపారు.

భాస్కర్ రెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి సంతాపం

ప్రజాశక్తి-డక్కిలి: డక్కిలికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు చెలికం భాస్కర్ రెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి నేదురుమల్లి రాజలక్ష్మమ్మ గురువారం ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. చెలికం భాస్కర్ రెడ్డి సుదీర్ఘకాలం పాటు రాజకీయంగా నేదురుమల్లి కుటుంబంతో నడిచారని, ఆయన మరణ వార్త విని చాలా బాధపడినట్లు తెలిపారు. ఆయన మరణం వ్యక్తిగతంగా, డక్కిలి మండలం రాజకీయాలకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు, ఆ బాధను తట్టుకునే శక్తి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

ఘనంగా మేరిగ మురళీధర్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి - గూడూరు టౌన్: వైసీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ 57వ పుట్టినరోజు వేడుకలు గురువారం పట్టణంలోని సనత్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు భారీ కేక్‌ను కట్ చేసి అక్కడి వారందరికీ పంచి పెట్టారు. పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ మేరిగ మురళీధర్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. జూన్ 4న వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. రానున్న ఐదేళ్ళలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం ఖాయమని పేర్కొన్నారు. ఎంపీపీ గురవయ్య, నాయకులు నాశిన నాగులు, నారాయణ రెడ్డి, పెంచల్ రెడ్డి, సుభాన్, బుజ్జి, రూపేష్ రెడ్డి, అనుదీప్, రుదీప్ రెడ్డి, సునీల్ రెడ్డి పాల్గొన్నారు.